క్లుప్తంగా

ఎస్‌ఆర్‌ఎఫ్ ఒలింపియాడ్‌లో విద్యార్థిని ప్రతిభ



హసన్‌పర్తి : ఇటీవల నిర్వహించిన శ్రీనివాస రామానుజన్ ఒలింపియాడ్ టాలెంట్ పరీక్షల్లో గోపాలపురం లోని విద్యాధరి పాఠశాల విద్యార్థిని అక్షిక ప్రతిభ కనబరిచింది. రాష్ట్రస్థాయిలో టాపర్‌గా నిలిచి అవార్డు సాధించింది. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై.వి.రావు, ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

జవాన్ల వేతనాలు పెంచాలి

వరంగల్ అర్బన్ : చాలీచాలనీ జీతాలతో విధులను నిర్వహిస్తున్నామని, వేతనాలు ఒక్కొక్కరికీ రూ.22,106లకు పెంచాలని బల్దియా కమిషనర్ ప్రావీణ్యకు టీఆర్‌ఎస్‌కేవీ యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందచేశారు. కమిషనర్‌ను కలిసిన వారిలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనువాస్, నాయకులు సాల్మన్, కుమార్ ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



కాజీపేట: మండలంలోని సోమిడి ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో రెడ్డి సహకార సంఘం నూతన క్యాలెండర్‌ను సంఘం సభ్యులు మంగళవారం ఆవిష్కరించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సంఘం సభ్యులతో కలిసి క్యాలెండర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఎడబోయిన రాజేందర్‌రెడ్డి, గొట్టిముక్కుల రత్నాకర్‌రెడ్డి, దోమ లింగారెడ్డి, దోమ రాజేందర్‌రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్మికుడు ఈ-శ్రామ్ కార్డు తీసుకోవాలి

కాజీపేట : అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికుల ప్రయోజనాలే లక్ష్యంగా అమలు చేస్తున్న ఈ-శ్రామ్ కార్డును ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు యమడాల హనుకాంత్ కోరారు. కాజీపేటలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు మంగళవారం ఈ-శ్రామ్ కార్డులను పంపిణీ చేశారు. కార్డుల వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రచారం చేస్తున్నా కార్మికులు ముందుకు రాకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, అనిత, భవాని, లలిత తదితరులు పాల్గొన్నారు.

'స్పెక్ట్రా గ్లోబల్'లో ముందస్తు సంక్రాంతి వేడుకలు



హన్మకొండ: హనుమకొండ ఎక్సైజ్ కాలనీలోని స్పెక్ట్రా గ్లోబల్ స్కూల్‌లో మంగళవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు. పాఠశాలను విద్యార్థులు రంగవల్లులు, బొమ్మల కొలువుతో అందంగా అలంకరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీ నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంతిరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులపై బోగిపండ్లు పోసి ఆశీర్వదించారు. ముఖ్య అతిథిగా ఇన్నర్‌వీల్ క్లబ్ జిల్లా చైర్మన్ వల్లం సునిత, మాజీ అధ్యక్షురాలు బి.సుమతినాయుడు,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌ఎంఏ శాఖ ఏర్పాటు

నయీంనగర్ : ఇండియన్ ఫిలిం మేకర్స్ అసోసియేషన్ వరంగల్ శాఖను ఏర్పాటు చేసినట్లు జాతీయ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి తెలిపారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ శాఖ అధ్యక్షుడిగా మూర్తిని నియమించినట్లు తెలిపారు. చిత్రపరిశ్రమలో 24 క్రాఫ్టుల ఆర్టిస్టులు ఇందులో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కపిల్ కైలాష్, శ్రీనివాస్, భరణి, వెంకటరమణ, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు

వరంగల్ చౌరస్తా : సద్గురు శ్రీ త్యాగరాజస్వామి 176వ ఆరాధనోత్సవాలు బుధవారం నుంచి 13వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తెలిపారు. వరంగల్ స్టేషన్ రోడ్డులోని రాధాకృష్ణ గార్డెన్‌లో కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. బుధవారం ఉదయం 8 గంటలకు రామలింగేశ్వరస్వామి దేవాలయం నుంచి రాధాకృష్ణ గార్డెన్ వరకు త్యాగరాజస్వామి రథయాత్ర ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

ప్రజాసేవలో రెడ్‌క్రాస్ ముందంజ

- ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

హన్మకొండ అర్బన్ : ప్రజాసేవలో రెడ్ క్రాస్ ఎప్పుడు ముందంజలో ఉంటుందని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్, రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు రాజీవ్‌గాంధీ హనుమంతు ఆధ్వర్యంలో జరిగిన ఐఆర్‌ఎస్ జిల్లా సర్వసభ్య సమావేశంలో వినయ్‌భాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రెడ్‌క్రాస్ ప్రస్తుత పాలకవర్గం ప్రజాసేవ కార్యక్రమాల్లో ముందుందని పాలకవర్గాన్ని ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్‌లో రెడ్‌క్రాస్ సేవా కార్యక్రమాల్లో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ముందుగా రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్‌రెడ్డి వార్షిక నివేదికను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సభ్యులకు వివరించారు. పాలకవర్గ సభ్యుడు పాపిరెడ్డి గడిచిన సంవత్సరాల 2018-19 నుంచి 2021-2022 వరకు ఆడిటెడ్ అకౌంట్స్, రాబోయే సంవత్సర ఆదాయ, ఖర్చుల అంచనాపై వివరించారు. గత సమావేశంలోని తీర్మానాలు, గడిచిన వార్షిక ఆడిటెడ్ అకౌంట్, రాబోయే సంవత్సర ఖర్చుల అంచనా పై వార్షిక నివేదికను ప్రవేశపెట్టగా ప్యాట్రన్ నాయిని రాజేందర్‌రెడ్డి ప్రతిపాదించగా, ప్యాట్రన్ రావులపల్లి అనిల్‌కుమార్, సభ్యులు అప్పం కిషన్ బలపర్చారు. అనంతరం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ సేవాతత్పరణతో కూడిందన్నారు. జీవిత కాల సభ్యులు రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలలో విరివిరిగా పాల్గొని ప్రజలకు సేవలందించాలన్నారు. అనంతరం ప్యాట్రన్‌లకు మెమోంటోలు, శాలువాలతో సత్కరించి, రాష్ట్ర అవార్డు గ్రహీతలకు గోల్డ్ ప్లేటెడ్ సిల్వర్, సిల్వర్ మెడల్స్ ప్రదానం చేశారు. సమావేశంలో కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ డాక్టర్ కె.సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి శ్రీనివాస్‌రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు శ్రీనివాస్‌రావు, పాపిరెడ్డి, టి.విజయలక్ష్మి, వెంకట్ నారాయణ, జయశ్రీ, హరిప్రసాద్, డీఆర్‌డీఓ శ్రీనివాస్‌కుమార్, టీజీవో, టీఎన్జీవో ప్రతినిధులు, రెడ్ క్రాస్ ప్యాట్రన్స్ ఎర్రబెల్లి స్వర్ణ, పాన్నాల రామ్మోహన్, అనిల్, శాశ్వత సభ్యులు, ట్రాన్స్‌జెండర్ రాష్ట్ర అధ్యక్షురాలు లైలా, పాల్గొన్నారు.

రక్తదానంపై అపోహలు తొలగాలి

రక్తదానంపై ప్రజల్లో అపోహలు తొలగాలని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఇప్పటి వరకు 26 సార్లు రక్తదానం చేసిన కూరపాటి సత్యప్రకాశ్‌రావు రూపొందించిన 'రక్తదానం-ఆవశ్యకత' కరపత్రాలను వినయ్‌భాస్కర్, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, ఐఆర్‌సీఎస్ చైర్మన్ పి.విజయచందర్‌రెడ్డి ఆవిష్కరించారు. రెడ్‌క్రాస్ పాలకవర్గ సభ్యులు ఈ.వి.శ్రీనివాస్‌రావు, పాపిరెడ్డి, విజయలక్ష్మి, జయశ్రీ, వెంకట నారాయణ, సుధాకర్‌రెడ్డి, హరిప్రసాద్, పాల్గొన్నారు.

సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకోవాలి

- ఎమ్మెల్యే అరూరి రమేష్



కాజీపేట అర్బన్: ముగ్గులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

కాజీపేట అర్బన్ : సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరు ఘనంగా జరుపుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. కాజీపేట మండలం కడిపికొండలోని జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఏజీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి ముగ్గుల పోటీలకు మహిళలు అనూహ్య స్పందన లభించిందన్నారు. మహిళల ముగ్గులను పరిశీలించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో దర్గా పీఏసీఎస్ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి, కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు, మాజీ కార్పొరేటర్ బస్కే శ్రీలేఖ, నాయకులు కంకణాల సంపత్‌రెడ్డి, బస్కే కృష్ణ పాల్గొన్నారు.

మడికొండ : గ్రేటర్‌లోని 46వ డివిజన్ మడికొండలోని డివిజన్ కార్యాలయం ముందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రైతుబంధు జిల్లా సమితి అధ్యక్షురాలు ఎల్లావుల లలితయాదవ్, డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, 46వ డివిజన్ అధ్యక్షుడు బొల్లికొండ వినోద్, ఉపేందర్, భిక్షపతి, కృష్ణమూర్తి, పాల్గొన్నారు.

వరంగల్ రూరల్ : 14 వడివిజన్‌లోని వరంగల్ ఏనుమాముల వ్యవసాయమార్కెట్‌లో ముగ్గులపోటీ నిర్వహించారు. కార్పొరేటర్ తూర్పాటి సులోచన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మామూనూరు ఏసీపీ నరేష్‌కుమార్, ఏనుమాముల సీఐ వి.చేరాలు, ఎస్సై శ్రీకాంత్, శ్రీలత పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు భాస్కర్, రాజశేఖర్, పార్టీ అధ్యక్షుడు నరసింహ, ప్రధానకార్యదర్శి ఎం.డి. ఆజామ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రంగరాజు విజయ, సుందరయ్యనగర్, రెడ్డిపాలెం పార్టీ అధ్యక్షులు జంగం రాజు, భూక్యా శంకర్, కొత్తపల్లి సునీల్, తదితరులు పాల్గొన్నారు.

చెరువులను శాటిలైట్ ద్వారా సర్వే చేయాలి



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న గొడుగు వెంకట్

హసన్‌పర్తి : జిల్లావ్యాప్తంగా ఉన్న చెరువులు, కుంటలను శాటిలైట్ ద్వారా సర్వే చేపట్టి, హద్దులు నిర్ధారించాలని మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం (టీఎంకేఎంకేఎస్) జిల్లా కార్యదర్శి గొడుగు వెంకట్ డిమాండ్ చేశారు. తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం మండల విస్తృతస్థాయి సమావేశం మంగళవారం మండలంలోని వంగపహాడ్‌లో నిర్వహించారు. సమావేశానికి వెంకట్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉచిత చేప పిల్లలకు బదులుగా సొసైటీలకు నగదు రూపంలో అందించాలన్నారు. గ్రేటర్ పరిధిలోని డివిజన్‌ల్లో అధునాతనమైన చేపపిల్లల మార్కెట్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాలతో చనిపోయిన చేపలకు ఇన్సూరెన్స్ చెల్లించాలని కోరారు. మత్స్యకారుల అభివృద్ధికి రూ.500 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. 50 ఏళ్లు దాటిన మత్స్యకార్మికుడికి రూ.5వేలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు.

30న జిల్లా సదస్సు

ఈనెల 30న ఉదయం 11 గంటలకు హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో జిల్లా సదస్సును నిర్వహించనున్నట్లు వెంకట్ తెలిపారు. ఈ సందర్భంగా సదస్సు కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. సదస్సుకు మత్స్యకారుల భారీ సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. టీఎంకేఎంకేఎస్ మండల కన్వీనర్ తెట్టె రవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వంగపహాడ్ మత్స్య సొసైటీ అధ్యక్షుడు ముల్కపల్లి సదానందం, నాయకులు పిట్టల జయరాజ్, తెట్టె బాబు, ముల్కలపల్లి సమ్మయ్య, పైడి, చేరాలు, రాజు, రమేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

21న ఎస్సీ మోర్చా శిక్షణ తరగతులు

కాశోజీ సెంటర్ : బీజేపీ అనుబంధ ఎస్సీ మోర్చా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన శిక్షణ తరగతులు ఈనెల 21న వరంగల్‌లోని గణపతి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించనున్నట్లు ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంతి కిరణ్ తెలిపారు. వరంగల్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో 2023 సంవత్సరంలో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలకు శిక్షణ తరగతులు రాష్ట్ర కమిటీ నిర్వహిస్తుందన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, శిక్షణ తరగతుల కన్వీనర్ బొట్ల శ్రీనివాస్, కో కన్వీనర్లు బన్న ప్రభాకర్, విజయరావు, మార్టిన్ లూథర్, రాజు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో ఈ నెల 11న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీఎస్ ఎన్పీడీసీఎల్ వరంగల్ టౌన్ డీఈ ఎస్.మల్లికార్జున్ తెలిపారు. బొల్లికుంట, వరంగల్‌లోని మహంకాళి దేవాలయం, కుమ్మరివాడ, గొల్లవాడ, నాగమయ్య దేవాలయం, గడీ, రామాలయం, శివాలయం, తెలంగాణ కాలనీ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

వరంగల్ సిటీ నివాసయోగ్యమైన ప్రదేశం

- భవిష్యత్‌లో అన్ని రంగాల్లో ఓరుగల్లు అభివృద్ధి
- కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్



అర్కిటెక్చర్ విద్యార్థులతో కుడా చైర్మన్ సుందర్‌రాజ్

నయీంనగర్ : వరంగల్ సిటీ నివాసయోగ్యమైన ప్రదేశమని, భవిష్యత్‌లో అన్ని రంగాల్లో ఓరుగల్లు అభివృద్ధి చెందనుందని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ హైదరాబాద్ విద్యార్థులు సీపీఓ అజిత్‌రెడ్డితో కలిసి ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆర్కిటెక్చర్ నాల్గవ సంవత్సరం విద్యార్థులు 40 మంది 'రీ డిస్కవర్ వరంగల్ -త్రూ ఏ టూరిజం లెన్స్' కార్యక్రమంలో భాగంగా 5 రోజుల పాటు వరంగల్‌లో పర్యటించారు. ఈ స్టడీ టూర్‌లో భాగంగా చివరి రోజు కుడా చైర్మన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆర్కిటెక్ట్, టూరిజం విద్యార్థులు ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిలో భాగం కావాలని, చారిత్రాత్మక ప్రాంతాలు జిల్లాలో అనేకం ఉన్నాయని, వరంగల్, హనుమకొండ, కాజీపేట పట్టణాలను వేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిని ప్రపంచానికి పరిచయం చేయాలని కోరారు. కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థలో అమలు చేస్తున్న ప్రణాళికలను విద్యార్థులకు సీపీఓ అజిత్‌రెడ్డి వివరించారు. ఆర్కిటెక్ట్ ఎం.శ్రీనివాసరావు, గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ కళాశాల ప్రొఫెసర్ స్రవంతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ సంకీర్తన, పాల్గొన్నారు.

పోచమ్మమైదాన్‌లో కోలాట ఉత్సవాలు



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి రంగయ్య

వరంగల్ : నగరంలోని పోచమ్మమైదాన్‌లో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా కోలాట ఉత్సవాలను మంగళవారం సీపీఎం వరంగల్ జిల్లా కార్యదర్శి సీహెచ్.రంగయ్య ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలపై దాడులు పెరిగిపోతున్న ఈ సమయంలో ఎలాంటి పరిస్థితులను అయినా ఎదుర్కొనేందుకు సిద్ధమై దేనికైనా భయపడకుండా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం కోలాటం ఆడిన మహిళలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు సింగారం బాబన్న, మాలోత్ సాగర్, సాంబమూర్తి, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి దుర్గయ్య, దాసారపు అనిల్, ప్రవీణ్, జానీ, లావణ్య, రమేష్, జీవన్, రాజేష్‌ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

మెట్టుగుట్టపై సంకటహర చతుర్థి పూజలు



మడికొండ : పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

మడికొండ : సంకటహర చతుర్థిని పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం మడికొండలోని శ్రీ మెట్టురామలింగేశ్వరస్వామి ఆలయంపై ఉన్న శ్రీ విజయగణపతి ఆలయంలో సంకటహర చతుర్థి సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకాలు, గరికలచే విశేష అర్చనలు, సంకటహర చతుర్థి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు పరుశరాం విష్ణువర్ధనచార్యులు, రాగిచేడు అభిలాష్‌శర్మ, పారుపల్లి సత్యనారాయణశర్మ, మంత్రోచ్ఛరణల మధ్య గరికలతో వైభవంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ సంకటహర చతుర్థి రోజు ప్రత్యేక పూజలు చేస్తే సంకటములు తొలగిపోతాయన్నారు. కార్యక్రమంలో కార్యనిర్వహణధికారి శేషుభారతి, చైర్మన్ నవీన్, రాజు, ప్రభాకర్, పాల్గొన్నారు.

కాజీపేట : స్థానిక స్వయంభూ శ్రీశ్వేతార్క మూలగణపతి దేవాలయంలో సంకటహర చతుర్థిని పురస్కరించుకుని మంగళవారం 58 లీటర్ల తేనెతో స్వామివారికి అభిషేకం నిర్వహించారు. నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణవర్మ తేనెతో అభిషేకం, అర్చనలు, అలంకరణ పూజలు నిర్వహించారు. భక్తులందరికీ మహాన్నదానం చేశారు.

కమ్యూనిటీహాల్ స్థలం ఆక్రమించేందుకు యత్నాలు

వరంగల్ : నగరంలోని 3వ డివిజన్ పైడిపల్లి శ్రీరాఘవేంద్ర ఆర్‌టీసీ కాలనీకి చెందిన కమ్యూనిటీ హాల్ స్థలంతో పాటు పాఠశాలకు కేటాయించిన స్థలాలను కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని కాలనీ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పిన్నింటి ప్రకాష్‌రావు, ఇట్టబోయిన కుమారస్వామి అన్నారు. మంగళవారం కమ్యూనిటీ హాల్ స్థలంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ సర్వేనెం.1242, 1243లో కమ్యూనిటీహాల్, శిశుమందిర్ నిర్మాణాలకు స్థలం కేటాయించామన్నారు. ఈ స్థలంను ఎవరు అమ్మినా, కొనుగోలు చేసినా చట్టప్రకారం చెల్లదన్నారు. ఈ స్థలంపై శ్రీరాఘవేంద్ర ఆర్‌టీసీ కాలనీ సొసైటీకి సర్వహక్కులు ఉన్నాయన్నారు. ఈస్థలంపై తప్పుడు రికార్డులు సృష్టించిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్, వరంగల్ పోలీసు కమిషనర వరంగల్ తహసీల్దార్లకు వినతిపత్రాలను అందజేశామన్నారు.

క్లుప్తంగా సమాచారం

బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ భరోసా

హసన్‌పర్తి : సీఎంఆర్‌ఎఫ్ బాధిత కుటుంబాలకు భరోసా అని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. 65వ డివిజన్ ఎల్లాపురానికి చెందిన గోలి కళావతికి మంజూరైన రూ.ఒక లక్ష చెక్కును మంగళవారం ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం నాగారంలో అనారోగ్యంతో మృతి చెందిన కొడరి కట్టయ్య యాదవ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

విద్యార్థులు ఉన్నతంగా ఆలోచించాలి

హసన్‌పర్తి : విద్యార్థులు బాగా ఆలోచించినప్పుడే ఉన్నతంగా ఎదుగుతారని ప్రముఖ మోటివేటర్ కుజాంపురం దామోదర్ అన్నారు. మండలంలోని ముచ్చర్ల జెడ్పీ పాఠశాలలో 'సంస్కార వికాసం'పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు అసాంఘీక కార్యకలాపాలకు దూరగా ఉంటూ మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

'సెయింట్ గ్యాబ్రియల్' విద్యార్థినిలకు జాతీయస్థాయి అవార్డులు



కాజీపేట రూరల్ : కాజీపేటలోని సెయింట్ గ్యాబ్రియల్ స్కూల్ విద్యార్థినులు ఉప్పుల సవాస్త, నవ్యశ్రీ జాతీయస్థాయి నవరస నాట్యమయూరి అవార్డులు గెలుచుకున్నట్లు ప్రిన్సిపాల్ బ్రదర్ అరుణ్‌ప్రకాష్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని చిలుకలూరిపేటలో జరిగిన కళానిలయం 38వ అవార్డు ఉత్సవాల్లో సరిత శ్రీనివాస్ నిర్వహించే శ్రీనిధి నృత్య కళాక్షేత్రంలో నృత్యభ్యాసం చేస్తున్న 9వ తరగతి విద్యార్థిని సవాస్త పాల్గొని జాతీయస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచి నవరస నాట్యమయూరి అవార్డును సాధించినట్లు తెలిపారు. అదే విధంగా నాట్య కళాక్షేత్రంలో శాస్త్రీయ నృత్యాన్ని అభ్యసిస్తున్న 7వ తరగతి విద్యార్థిని నవ్యశ్రీ నృత్య ప్రదర్శనలో ప్రథమ స్థానంలో నిలిచి అవార్డును గెలుచుకుంది. విద్యార్థులను ప్రిన్సిపాల్ అరుణ్‌ప్రకాష్ ఉపాధ్యాయులు, అభినందించారు.

హక్కుల సాధనకు నిరంతర పోరాటాలు



హసన్‌పర్తి : ఉద్యోగ, కార్మికుల హక్కుల సాధనకై సీఐటీయూ నిరంతరం పోరాటాలు చేస్తుందని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు. ఈనెల 18 నుంచి 22 వరకు బెంగుళూర్‌లో నిర్వహించనున్న సీఐటీయూ 17వ జాతీయ మహసభలను విజయవంతం చేయాలని కోరుతూ మండలకేంద్రంలో మంగళవారం సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపీడీ సమాజం మార్పు కోసం ప్రజలను చైతన్యవంతం చేస్తూ పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు.

కాజీపేట వాసికి సిల్వర్ మెడల్



కాజీపేటరూరల్ : ఛత్తీస్‌గడ్ రాయఘర్‌లో జరిగిన నేషనల్ లెవెల్ పవర్ లిఫ్టింగ్ చాంఫియన్‌షిప్-2023 పోటీలో కాజీపేట రాంనగర్‌కు చెందిన ఎండీ.జాఫర్ ద్వితీయస్థానం నిలిచి సిల్వర్ మెడల్‌ను కైవసం చేసుకున్నాడు. జనవరి 5 నుంచి 8 వరకు జరిగిన నేషనల్ చాంఫియన్‌షిప్‌లో రాంనగర్‌లో నేషనల్ ఐరన్ జిమ్ సెంటర్ నిర్వాహకుడు జాఫర్ 59వ క్యాటగిరి విభాగంలో పాల్గొని ద్వితీయ స్థానం నిలిచాడు. అదేవిధంగా కరీంనగర్ రైల్వే ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న రైల్వేట్రాక్ ఉమెన్ సిహెచ్.మమత నేషనల్ లెవెల్ పవర్ లిఫ్టింగ్ చాంఫియన్‌షిప్ పోటీలో పాల్గొని 4వ స్థానంలో నిలిచి సర్టిఫికెట్‌ను అందుకున్నారు.

కాజీపేట ఆర్పీఎఫ్ సీఐ అభినందన

కాజీపేట రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఆర్‌పీఎఫ్ సీఐ సంజీవరావు నేషనల్ లెవల్ పవర్ లిఫ్టింగ్ చాంఫియన్‌షిప్ పోటీలో పాల్గొని సిల్వర్ మెడల్‌ను సాధించిన జాఫర్‌ను, మమతను అభినందించారు.

కేయూ వద్ద సీఐటీయూ జెండావిష్కరణ

కేయూ క్యాంపస్ : ఆల్ ఇండియా జాతీయ మహాసభలు బెంగుళూరులో జరగుతున్న సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం కేయూ మొదటిగేట్ వద్ద రామచందర్ అధ్యక్షతన యూనియన్ కార్యదర్శి పెండ్యాల రవి సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా ఆ సంఘం అధ్యక్షుడు మెట్టు రవి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కచ్చకాయల చిరంజీవి, వర్కింగ్ ప్రెసిడెంట్ రవి కుమార్, కోశాధికారి రాజేందర్, పాల్గొన్నారు.

ఆశయాలను కొనసాగించాలి

హసన్‌పర్తి : పేదల ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన వారి ఆశయాలను కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్ర భిక్షపతి అన్నారు. మల్లారెడ్డి, పాడి చంద్రారెడ్డి 42వ వర్ధంతిని ఎల్లాపురంలో సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భిక్షపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ జెండాను ఆవిష్కరించారు.

రేపు ముగ్గుల పోటీ

హన్మకొండ: హనుమకొండ కనుకదుర్గ కాలనీలోని పార్కులో ఈ నెల 12న ముగ్గుల పోటీ నిర్వహించనున్నట్లు 59వ డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలో పాల్గొనే మహిళలు కావాల్సిన రంగుల, ఇతర మెటీరియల్ వారే తెచ్చుకోవాలని సూచించారు.

సమాజ సేవలో వర్తకసంఘం



మాట్లాడుతున్న సంఘం అధ్యక్షుడు రవీందర్

వరంగల్ : దేశాయిపేటరోడ్డులోని వర్తక సంఘం వ్యాపారంతో పాటు సమాజసేవ కార్యక్రమాలతో ముందుకు సాగుతోందని సంఘం శాశ్వత అధ్యక్షుడు అడెపు రవీందర్ అన్నారు. దేశాయిపేటరోడ్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో సంఘం 10వ సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు, నవరాత్రి ఉత్సవాలతో పాటు పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, పాఠ్యపుస్తకాలు అందించే కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అనంతరం ఎన్నికల అధికారి వడ్నాల నరేందర్ పర్యవేక్షణలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం ప్రధాన కార్యదర్శిగా వీరరౌతు విజయభాస్కర్‌రెడ్డి, కోశాధికారిగా శిరుపమాధవ్, ఉపాధ్యక్షులుగా 13వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ కుమార్‌జోషి, సంయుక్త కార్యదర్శులుగా ఆకుల మహేష్‌కుమార్, వనపర్తి సురేష్‌కుమార్, ఎండి.సమీయుద్దీన్, ఆర్గనైజర్లుగా తాళ్లపల్లి పూర్ణచందర్, అడెపు ప్రశాంత్, సహాయ కోశాధికారిగా రవిప్రసాద్‌లు ఎన్నికయ్యారు.

విజేతలను అభినందించిన కమిషనర్



విజేతలను అభినందిస్తున్న కమిషనర్ ప్రావీణ్య

వరంగల్ అర్బన్ : ఓపెన్ నేషన్ బాక్సింగ్ చాంపియన్ షిప్-2023లో విజేతలుగా నిలిచిన చిన్నారులను గ్రేటర్ వరంగల్ కమిషనర్ ప్రావీణ్య అభినందించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో కమిషనర్‌ను కలిసిన విజేతలను ప్రశంసపత్రాలను పరిశీలించి, మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. నగరానికి చెందిన సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థులతో పాటు, పరకాల జెడ్పీఎస్‌ఎస్‌కు చెందిన విద్యార్థులు పతకాలను ఎస్‌కె.రిజ్వాన్ (40-42 కిలోల విభాగం) సిల్వర్ మెడల్, ఎస్.కే.సోహెఫ్ (36-38 కిలోల విభాగం) కాంస్య పతకం, సబ్ జూనియర్ విభాగంలో షేక్ సోహెల్ (48-50)లో బంగారు పతక, కార్తికేయ (71 కిలోల విభాగం)లో బంగారు పతకం, బి.శివ (77 కిలోల విభాగం) బంగారు పతకం సాధించారు. కార్యక్రమంలో కోచ్ శాంసోన్, అప్జల్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ బియ్యం కొనసాగించాలి

హన్మకొండ అర్బన్ : కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ బియ్యం కిలో తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం యథావిధిగా అమలు చేయడం వల్ల రాష్ట్రంలో 95 లక్షల కుటుంబాల ఆహారభద్రతపై తీవ్ర ప్రభావం పడుతుందని, కేంద్రం ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి సారంపెల్లి వాసుదేవరెడ్డి, గుమ్మడిరాజుల రాములు డిమాండ్ చేశారు. మంగళవారం వారు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని, లేకుంటే రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేక నిధులు కేటాయించాని సబ్సిడీ బియ్యం పథకాన్ని కొనసాగించాలన్నారు. అర్హులైన అనేక మంది రేషన్‌కు దూరం కావాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు దేవరాజు లత, అంగిడి రమాదేవి, ఎండీ ఆలీషా, పెరక శ్రీనివాస్, ఈసంపెల్లి స్వామి, ఎంజీ అజీమా, మొగిలి, ధర్మారెడ్డి, సురేష్, పాల్గొన్నారు.